## బొగ్గు గని కార్మికులకు దీపావళి బోనస్

గోదావరిఖని, అక్టోబర్ 8: బొగ్గు గని కార్మికుల బోనస్ (పనితీరు లింక్డ్ రివార్డ్) నిర్ణయించడానికి ఆదివారం న్యూఢిల్లీలో సమావేశం జరిగింది. గని కార్మికులకు రూ.1.20లక్షలు ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేసింది. సీఐఎల్ యాజమాన్యం రూ.79,500 ప్రతిపాదించింది. సుధీర్ఘ చర్చల అనంతరం రూ.85వేల బోనస్ చెల్లింపునకు అంగీకారం కుదిరినట్లు సమాచారం. 2022 సంవత్సరంలో దీపావళి బోనస్‌ను రూ.76,500 బోనస్‌గా చెల్లించారు.

## సాయం అందజేత

జ్యోతినగర్, అక్టోబర్ 8: మూడేళ్లుగా మంచానికి పరిమితమైన ఎన్టీపీసీ ఇందిరమ్మకాలనీకి చెందిన వెంకటాచారికి ఆమెరికాకు చెందిన సహృద ఫౌండేషన్ బాధ్యురాలు హిమబిందు రూ. 5వేలు సాయం అందించారు. నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేశ్‌గౌడ్ ద్వారా సాయం అందజేశారు. తమ సేవలు కొనసాగి స్తామని హిమబిందు పేర్కొన్నారు. గోపగోని రమేశ్ నవీన్‌గౌడ్, భరత్‌గౌడ్, చంద్రశేఖర్ ఉన్నారు.



అపూర్వ సమ్మేళనంలో కలుసుకున్న రామగుండం 1986-87 ఎస్సెస్సీ బ్యాచ్

## అపూర్వ సమ్మేళనం

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 8: రామగుండం జడ్పీ హైస్కూల్లో 1986-87 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు 36 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. రామగుండం జెన్‌కో ఫీల్డ్ హాస్టల్ ఆవరణ ఇందుకు వేదికైంది నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పొద్దంతా తీపి కబుర్లతో ఉల్లాసంగా గడిపారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మహబూబ్ అలీ, పీ శంకరయ్య, జ్ఞానాంబ, జమాలొద్దీన్, వెంకటశివ, ఖురైషి, పద్మారాణి, శారదను సన్మానించారు. తమ సామాజిక సేవలో భాగంగా విద్యబోధనలు అందించిన జడ్పీ స్కూల్‌కు 8 సీసీ కెమెరాలను బహూకరించారు. ఈ సమ్మేళనానికి రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎస్ఈ పీ విజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, పూర్వ విద్యార్థులు ముక్కెర శ్రీనివాస్, అబ్దుల్ తఖీ, రాజబాబు, మహ్మద్ హాఫీజ్, కందుల పోచం, అలీబాబాబ, రమేశ్, అబ్దుల్ రహీం, ఎన్ రవీందర్, ఎ లక్ష్మీనారాయణ, సీ రాజు, ఆర్ రవీందర్, కత్తెరమల్ల రమేశ్, జోసెఫ్, నర్సింగరావు, తదితరులు ఉన్నారు.

## ఐదేండ్లలోపు పిల్లలకు టీకాలు వేయించాలి

పెద్దపల్లి, అక్టోబర్ 8: ఐదేండ్ల లోపు పిల్లలకు తప్పిన ప్రతి టీకా వేయించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం మూడో రౌండ్ ఈనెల 9-14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు వరకు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తీసుకోకుండా ఉన్నవారికి, అదే విధంగా గర్భిణులు వ్యాధి నిరోధక టీకాలు తీసుకోనట్లయితే వారందరికీ ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం ద్వారా టీకాలు ఇవ్వనున్నట్లు వివరించారు. జిల్లాలో అన్ని పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లు, గ్రామాల్లోని ఇమ్యూనైజేషన్ సెషన్ సెంటర్లలో టీకాలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. మొత్తం ఇమ్యూనైజేషన్ సెషన్ల సంఖ్య- 187 అని, పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు లోపు పిల్లలు టీకాలు తీసుకోని వారిని సర్వే ద్వారా గుర్తించిన పిల్లల సంఖ్య- 483 అని, అదే విధంగా టీకాలు తీసుకోని గర్భిణుల సంఖ్య - 140 అని, వీరందరికీ టీకాలు ఇస్తామని వెల్లడించారు.

## ట్రినిటీలో వన్డే వర్క్‌షాపు

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 8 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఐ క్యూ ఆధ్వర్యంలో న్యాక్ సివోస్ పీవోస్ మ్యాపింగ్ అండ్ అటైన్మెంట్ అనే అంశంపై వన్డే వర్క్ షాపు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా న్యాక్ ఎక్స్పర్ట్, ప్రొఫెసర్ డాక్టర్ వెంకట శివ హాజరై పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక కాలేజ్ న్యాక్, ఎన్బీ అక్రిడేషన్ పొందే క్రమంలో సీఓఎస్ పివోస్ మ్యాపింగ్, అటైన్మెంట్ అవుట్ కం బేసిడ్ ఎడ్యుకేషన్ యొక్క ప్రాముఖ్యతను అధ్యాపకులకు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ నటరాజన్, డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ కౌశల్య, రామ్మోహన్, స్వాతి, ప్రభాకర్, డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా నిలుస్తున్న సీఎంఆర్ఎఫ్



మంథని : చెక్కులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కమాన్‌పూర్ : గుండారంలో చెక్కులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

మంథని, అక్టోబర్ 8: ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు అండగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అన్నారు. స్థానిక పోచమ్మవాడకు చెందిన రంగు ప్రసాద్‌కు రూ.15వేలు,గంగాపురికి చెందిన చెందిన మూల వాణికి రూ. 25వేలు, పద్మశాలీవీధికి చెందిన పెండం రాధకు రూ. 16వేల విలువైన చెక్కులను స్థానిక రాజగృహలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వివిధ కారణాలతో అనారోగ్యానికై గురై అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ దవాఖానల్లో వైద్యం చేయించుకున్నారని పేర్కొన్నారు. ఆర్థిక సాయం కోసం జడ్పీ చైర్మన్ సహకారంతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపెల్లి కుమార్, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, శ్రీపతి బానయ్య, కొట్టే పద్మ రమేశ్ పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

రామగిరి, అక్టోబర్ 8: మండలంలోని లద్నాపూర్‌కు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. గ్రామానికి చెందిన సత్యనారాయణకు రూ.18 వేలు, కామ సాయి కిరణ్‌కు రూ.12,500, గుండ కుమార్‌కు రూ.40వేలు మంజూరయ్యాయి.బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చెక్కులు అందజేశారు. సర్పంచ్ బడికెల విజయ శ్రీనివాస్, ఎంపీటీసీ మేడగోని ఉమ రాజయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి బర్ల కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మల అశోక్, పెద్దపల్లి సంతోష్, నాయకులు రొడ్డ శ్రీనివాస్, వేల్పుల కుమార్, పులి బాపు, రామిండ్ల సునీల్, రాంచందర్, రాయమల్లు, అక్కపాక ఓదెలు, సాగర్, జానీ, పోరెడ్డి రమణ, అనిల్, సాగర్, రత్న అశోక్, చిప్ప సతీశ్, శ్రీకాంత్, కొత్తపల్లి భిక్షపతి, మేరుగు సంతోష్, నేరేళ్ల హరీష్, సంతోష్, ఓదెలు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, అక్టోబర్ 8: గుండారం గ్రామానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈమేరకు గుండారానికి చెందిన పిడుగు భీమయ్యకు రూ.20వేలు, రాచకొండ సరోజకు రూ.25వేలు, స్వరూపకు రూ.26వేలు, దండె రజనీకాంత్‌కు రూ.36వేలు, లతకు రూ.9వేలు మంజూరయ్యాయి. కమాన్‌పూర్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపీపీ రాచకొండ లక్ష్మి, ఉపసర్పంచ్ చంద్రమౌళి, దండె కిషన్, సిరవేణి వేణు, రాచకొండ రవి, బాలకృష్ణ, కనకరత్నం, సంపత్, గట్టయ్య, రమేశ్, కుమార్, శేఖర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక



కమాన్‌పూర్ : రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన గుండారం విద్యార్థులు

కమాన్‌పూర్, అక్టోబర్ 8: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఎన్టీపీసీలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గుండారానికి చెందిన 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. సీహెచ్ లక్ష్మి ప్రసన్న, హరిణి, తేజస్విని, వరుణ్‌శ్రీ, ఆర్ అక్షయ, శివమారుతి, అరుణ్ కుమార్, సాయి ప్రసన్న, సాహిత్, శ్రీరామ్ ప్రతిభ చూపారు. వారిని జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, యోగా మాస్టర్ మల్లయ్య ఉపాధ్యాయులు స్వరూప, గోపాల్, సత్యనారాయణ, సుల్తానా అభినందించారు.

ధర్మారం,అక్టోబర్8: మండల కేంద్రానికి చెందిన పతంజలి నిత్య యోగా అభ్యాసకులు దేవి అంజయ్య, ఈగం ప్రసాద్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం గోదావరిఖనిలో టౌన్ షిప్‌లోని పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయిలో నిర్వహించిన యోగా పోటీల్లో వారు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరిని ధర్మారం పతంజలి యోగా గురూజీ దంపతులు జంగిలి మంజుల-సుధాకర్, తోటి అభ్యాసకులు అభినందించారు.

## ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

సుల్తానాబాద్, అక్టోబర్ 8 : ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కోలేటి రమేశ్ అన్నారు. సుల్తానాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎన్నికైన పల్ల అపర్ణాసురేశ్ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం నిర్వహించారు. అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, వంగల వెంకటనారాయణ, కొమురవెల్లి రాజేందర్,మొగిలిపల్లి కృష్ణమూర్తి, పెద్ది వెంకటేశ్, సముద్రాల దర్మేందర్, పద్మ, శ్రావణి, మాడూరి ప్రసాద్, అనగం వెంకట్రాజం, చకిలం మారుతి, అల్లంకి సత్యనారాయణ, అల్లంకి హరిష్, ఎల్లంకి రాజన్న, రామిడి హసిని, పల్ల వనితా, బాదం వాణి, అల్లెంకి స్వాతి తదితరులు పాల్గోన్నారు.



పల్ల అపర్ణా సురేశ్ దంపతులను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

## 25వ డివిజన్‌లో స్వచ్ఛతా హీ సేవా




స్వచ్ఛతా హీ సేవా ప్రారంభిస్తున్న కార్పొరేటర్

కోల్‌సిటీ, అక్టోబర్ 8: రామగుండం నగర పాలక సంస్థ పరిధి 25వ డివిజన్‌లో స్వచ్ఛత హీ సేవా చేపట్టారు. ఆ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, ఎస్.బీ ఏసీపీ మల్లారెడ్డిలు హాజరై జెండా ఊపి ప్రారంభించారు .అనంతరం డివిజన్ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త, చెదారం, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బస్తీ వాసులు నాగేందర్, సదానందం, కమలాకర్ రావు, డేవిడ్, శ్రీనివాస్, ఓదెలు, రమేశ్, తిరుమల్, శ్రీనివాస్, సంతోష్, వీరస్వామి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీసీగా ఎంపికైన యువకుడికి సన్మానం



ఆవుల నగేశ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్, నాయకులు

ధర్మారం,అక్టోబర్8: బొట్లవనపర్తి కి చెందిన ఆవుల నగేశ్ ఇటీవల పీసీగా ఎంపికయ్యాడు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్ సదరు యువకుడితో పాటు అతని తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం యువకులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఉప సర్పంచ్ మోటపలుకుల సత్యనారాయణ, వార్డు సభ్యులు నేరెళ్ళ కిరణ్, రెడపాక వినోద్ కుమార్, గంగారపు లక్ష్మి రాజలింగు, డీలర్ దారవేని ఓదెలు, బీఆర్ఎస్ మండల యూత్ కోఆర్డినేటర్ ఆకారి సత్యం,యూత్ అధ్యక్షుడు బొట్ల కృష్ణమూర్తి తదితరులు కృజ్ఞతలు తెలిపారు.